జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 15 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 3




## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకు డాక్టరేట్ అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ

- డాక్టరేట్ పొందిన గుమ్మడిని అభినందించిన పలువురు.



**కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ, నిత్యం ప్రజా సమస్యలే తన అజెండాగా పోరాడే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకు గౌరవ డాక్టరేట్ లభించింది.శనివారం చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆయన ఈఅవార్డును అందుకున్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా,నిబద్ధతైన సేవలు అందించినందుకు గాను యూనివర్సిటీ కమిటీ గుమ్మడి నరసయ్యను ఈ అవార్డుకు ఎంపిక చేసి సత్కరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డా.గౌని నర్సింహా గౌడ్,నామినేషన్ కమిటీ మెంబర్ ఎండీ.అరిఫుద్దీన్ చేతుల మీదుగా గుమ్మడి నరసయ్య ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి మాట్లాడుతూ తనకు డాక్టరేట్ ఇచ్చి సత్కరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడిని పలువురు అభినందించారు.





## దాసరి సేవలు సమాజానికి ఆదర్శం

### మంత్రి తుమ్మల

- దేవాలయ కళ్యాణ మండపం ప్రారంభించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని 15వ బెటాలియన్ ప్రాంగణంలో గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి సహకారంతో నూతనంగా నిర్మించబడిన దేవాలయ కళ్యాణ మండపాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రిని కమాండెంట్ ఏ. అంజయ్య పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తుమ్మల శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కళ్యాణ మండపాన్ని అధికారికంగా ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. మండపాన్ని పూలతో అందంగా అలంకరించారు. ఈ కళ్యాణ వేదిక నిర్మాణానికి దాతగా దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన)మరియు వారి కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి విశేష సహకారం లభించింది. వారి ఉదార సహకారంతో నిర్మించబడిన ఈ వేదిక బెటాలియన్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాలు, వివాహాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి శ్రేయోభిలాషి కార్యక్రమాలకు సహకరించిన దాతలను అభినందించారు. సిబ్బంది, సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఈ వేదిక భవిష్యత్తులో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ బి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్.ఐలు రామ సత్యనారాయణ, ఉదయ్ కుమార్, ఆర్.ఎస్.ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.





## వైరా పురపీఠం కాపాక - బొర్రాక..

- రాంపుడి రాజ్యలక్ష్మి అపజయం కావడంతో.. చంద్రకళకి లయన్ క్లియర్.!
- నేను సైతం బొర్ర ఉమాదేవి

**ఖమ్మం వైరా, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని జరిగిన ఎన్నికల్లో 20 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాల్లో పోటీ చేసి 12 స్థానాలు కైవాసం చేసుకుంది. ఒక్క వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది. ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా గెలుపొందడంతో ఆవార్డు కూడా కాంగ్రెస్ ఖాతాలో ఉన్నట్టే, కాంగ్రెస్ కి 13 స్థానాలు ఉన్నాయి. బిఆర్ఎస్ 6, సిపిఎం ఒకటి దక్కించుకున్నాయి. పూర్తి మెజార్టీ కాంగ్రెస్ కి ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులను ఖరారు చేయటానికి, అభ్యర్థులను హైదరాబాద్ తరలించారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవులపై ఆ పార్టీ కసరత్తు చేస్తుంది. చైర్మన్ ఎవరికి ఇవ్వాలి అనే దానిమీద రసవత్తరంగా శనివారం హైదరాబాదులో చర్చలు జరిగినట్టు సమాచారం. భట్టి విక్రమార్క నిర్ణయంతో కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ చంద్రకళ చైర్పర్సన్ అయ్యే అవకాశం ఉందని పార్టీలో వినికిడి, వైస్ చైర్మన్ పదవిని

మిగతా 2 లో...

## సమయం చాలా విలువైనది సద్వినియోగం చేసుకోండి

- ఎస్ వి అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాం ప్రసాద్

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** ఎరుపాలెం లో ఎస్ వి అకాడమీ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు ఎస్ వి అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీ పి సతీష్ కుమార్ గారు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్వీ అకాడమీ చైర్మన్ శ్రీ మిరియాల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ టైం విలువ చాలా గొప్పది సమయానుకూలంగా విద్యను అభ్యసించి మంచి మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు పాఠశాలకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని రాబోయే రోజులలో

మిగతా 2 లో...




## చిన్ననాటి స్నేహం మరువని జ్ఞాపకం

- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వెల్లు విరిసిన ఉత్సాహం
- వేంసూరు జడ్పీ ఎస్ఎస్ హైస్కూల్ ప్లాటినం జూబ్లీ వేడుకలు



**వేంసూరు ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** వేంసూరు మండలంలో వేంసూర్ గ్రామంలో ప్లాటినం జూబ్లీ వేడుకలు జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఈరోజు ఘనంగా జరిగాయి ఈ స్కూల్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా కమిటీ వారు ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అనేక ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనేక జ్ఞాపకాలు వెల్లువిరిసాయి. చిన్ననాటి స్నేహం ఒక జ్ఞాపకం అంటూ పూర్వ విద్యార్థులు తమ మధుర గీతిక పంచుకున్నారు ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేసుకుంటూ తమ జీవితాల్లో స్థిరపడిపోయిన పూర్వ విద్యార్థులందరూ మరల తమ గ్రామానికి వచ్చి తమ పాత స్కూల్లో చిన్ననాటి స్నేహితులతో కలిసిన ఆ గుర్తులు ఆ యొక్క మధుర జ్ఞాపకాలు మరొకసారి పునరావృత్తం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందంటూ వారు చెప్పుకొచ్చారు

## వైరా పురపీఠం కాపాక - బొర్రాక..

(మొదటి పేజీ తరువాయి...)

కాపు సామాజిక వర్గానికి చెందిన కట్ల సంతోష్ కి ఇవ్వటానికి సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. అయితే గతంలో అదే సామాజిక వర్గానికి చెందిన ముళ్లపాటి సీతారాములు ఆ పదవి కోసం ప్రయత్నిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో వైస్ చైర్మన్ గా పని చేశారు. కాబట్టి ఈసారి ఇతరులకు ఇవ్వాలనె ఆలోచన కాంగ్రెస్ కి ఉందనేది సమాచారం. గతంలో పదవి అనుభవించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవి ఇస్తే, ప్రజల్లో వ్యతిరేక సంకేతాలు పోతాయనే పార్టీ భావిస్తున్నట్టు తెలిసింది. మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబమైన, కట్ల సంతోష్ కి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు కాంగ్రెస్లో ప్రచారం జరుగుతుంది. బీసీ బలమైన కాపు వర్గానికి చెందిన, కట్ల సంతోష్ కి అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే చైర్ పర్సన్ రేసులో మూడవ వార్డు అభ్యర్థి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రరాజశేఖర్ సతీమణి ఉమాదేవి చైర్పర్సన్ అభ్యర్థి పదవిని ఆశిస్తున్నారు. ఆమెకు బీసీ కోటాలో వస్తుందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో 42 శాతం బీసీలకు అవకాశం ఉంది కాబట్టి తనకు చైర్ పర్సన్ పదవి వస్తుందని కాంగ్రెస్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బొర్రా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు కావడంతో ఆయన చక్రం తిప్పి ఉమాదేవికి చైర్పర్సన్ పదవి ఇప్పించే అవకాశం ఉందని ఆయన వర్గం భావిస్తుంది. ఏది ఏమైనా వైరా పీఠం ఉత్కంఠంగా మారిందని ప్రజలు భావిస్తున్నారు.

## సమయం చాలా విలువైనది సద్వినియోగం చేసుకోండి




(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలలో ప్రత్యేకమైన కంప్యూటర్ విద్య స్పోకెన్ ఇంగ్లీష్ కరాటే మరియు డాన్స్ సంబంధించిన వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ తరగతి బోధించిన ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి ఈ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు –సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదన్నారు. గ్రామాభివృద్ధిలో ఇటుపాలకులు, అటు ప్రజలు, అధికారులు ఐక్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి లో ఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, ఏఎన్యం వై.రాణి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆశా వర్కర్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

- ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్
- 17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు.తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు.మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని,ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని,హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మైక్ సెట్ వితరణ

- వితరణ దాత
- కొత్తకమలాపురం వాసి తిరుమలాచారి.
- నేడు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం.



**కారేపల్లి, ఫిబ్రవరి14, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామానికి చెందిన గుండోజు తిరుమలాచారి దేవాలయ కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి,గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మైక్ సెట్ ను అందించారు. ఈ మైక్ సెట్ ను 22 వేల రూపాయలతో కొనుగోలు చేసి శ్రీ పోతులూరి వీరబ్రహ్మం దేవాలయానికి అందజేయడం జరిగిందని గుండోజు తిరుమల చారి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామమూర్తి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయంలో నేటి సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రత్నవిలాసాచారి, మియాపురం రమేష్, శ్రీరామోజు రమేష్,కొమ్ము ఉపేందర్,గుండోజు శ్రీను, మోడేపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్స్ ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి

- ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్




**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)** కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులు భర్తీ చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ( ఐ.ర్ అండ్ పి.ఎం ) ప్రధాన కార్యాలయం కొత్తగూడెం కు స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ద్వారా వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికు మార్ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆపరేటర్లకు సంబంధించి సీ గ్రేడ్ మరియు బి గ్రేడ్ పదోన్నతులు కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు,కొత్తగూడెం, ఇల్లెందు,సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న బి గ్రేడ్ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు.

# వేంసూర్ జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

♦ అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వేంసూర్ ఫిబ్రవరి 14ప్రజాజ్యోతి:** వేంసూరు మండలంలో గల వేంసూరు గ్రామంలో జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఈరోజు ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి స్కూలు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఈ వేడుకలను కమిటీ వారు చాలా గొప్పగా ఘనంగా నిర్వహించారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం కమిటీ వారు చాలా కష్టపడ్డారు వారం పది రోజుల నుంచి వారిని సమకూర్చే పనులు బాగుమయ్యారు అందరికీ అన్ని వసతులు కల్పించారు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా భోజనాలు ఏర్పాటు చేశారు ఈ స్కూల్లో చదివిన చాలా గొప్పవారు దూర ప్రాంతాల నుండి వచ్చారు చాలామంది విదేశీయులను కూడా తిరిగి వచ్చారు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వారి స్నేహితులు వారి చిన్ననాటి జ్ఞాపకాలు ఈ సమయంలో పంచుకొని చాలా ఆనందంగా వారి యొక్క భావాలను వ్యక్తపరిచారు మొదటి బ్యాచ్ నుండి 2025 బ్యాచ్ వరకు అందరు విద్యార్థులు ఇందులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు విద్యార్థులు వారు చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని మరొకసారి చిన్నపిల్లలా మారిపోయారు ఉపాధ్యాయులు వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని మరొకసారి తమ వృత్తిని జ్ఞాపకం చేసుకున్నారు మొత్తానికి వేంసూర్ మండలంలో వేంసూర్ గ్రామంలో జడ్పిటిఎస్ హైస్కూల్లో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.











## కేరళ రాష్ట్రంలో బి ఈ ఎఫ్ ఐ ఐదవ మహిళా సదస్సు







**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఫిబ్రవరి 2026 7,8 తేదీలలో కేరళ రాష్ట్రం లో కోజికోడ్ పట్టణం లో జరిగిన ఆల్ ఇండియా బి ఈ ఎఫ్ ఐ అయిదవ 5వ మహిళా సదస్సు నిర్వహించబడినది. ఈ సదస్సు కు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం డీసీసీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డి ఈ ఎఫ్ ఐ సభ్యులైన కం.ఎన్.దుర్గా దేవి మేనేజర్ హెచ్ ఓ, కం. సిహెచ్. రీటా మేనేజర్ చింతకాని బ్రాంచ్ పాల్గొన్నారు. ఈ సదస్సు చివరి రోజు ది. 8-02-2026 ఆల్ ఇండియా మహిళా కమిటీ బి ఎఫ్ ఐ 29 మంది సభ్యులతో ఎంపిక కాబడినది. ఈ కమిటీ కి తెలంగాణ రాష్ట్రం నుండి ఖమ్మం డీసీసీబీ బి ఈ ఎఫ్ ఐ నాయకురాలైన కం. ఎన్.దుర్గా దేవి, మేనేజర్ హెచ్ ఓ ఎంపిక కాబడినది. ఈ సందర్భంగా కం. దుర్గా దేవి ని అసోసియేషన్ బి ఈ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కం. ఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కం. జె. అనిల్ కుమార్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కం. పి. మంగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కం. డి. రవి, రవీందర్, రవి,ఇతర నాయకులు కం. ఎం. స్రవంతి, కె. శ్రీవాణి, కవిత, సిహెచ్ . రీటా,మంజూష,సంతోషి, రూపావతి, భార్గవి, దివ్య, ప్రియాంక, జి.సింధు,పి అశోక్, పర్వతాలు, లెనిన్, లక్ష్మణ్, రాంబాబు, రమేశ్, డి.సతీష్, బి.రవి, భాస్కర్, రామసుందర్, జాని మియా మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు కం. వెంకట్రామయ్య బి ఈ ఎఫ్ ఐ స్టేట్ జనరల్ సెక్రటరీ, Com. జి. క్రాంతి,. ప్రకాష్ పాండే, ఎన్. సుందర రావు, MD. అఫ్జల్, డి. ఆనంద రావు, ఎం పి చౌదరీ, జి. షణ్ముఖా చారి, బి. మోహన్ రావు, ఎం. కృష్ణ,చ్. గురుమూర్తి, వై. మంగపతి రావు, కె. ప్రభాకర్, కె. ఉమా మహేశ్వర రావు.బి. హంజా, ఇంకా బ్యాంకు అధికారులు, తోటి ఉద్యోగులు తదితరులు అందరూ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపినారు.

## మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు



**సత్తుపల్లి ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో శనివారం తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను మంత్రి అభినందించారు. తన వంతు సహకారం అందిస్తామని,హామీ ఇచ్చారు.మంత్రి తుమ్మలను కలిసిన వారిలో చల్లగుల్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు వేణు, నాగళ్ల నాగేశ్వర రావు, నాగళ్ల రామారావు, శివ వేణు, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీనులున్నారు.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు పూర్వ విద్యార్థుల వితరణ

♦ ముఖ్య అతిథి గా హాజరై న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుండాల కృష్ణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని గుట్టల బజార్ ప్రాంతంలో గల మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు ఆపాఠశాల లో విద్యనభ్యసించిన 1982 బ్యాచ్ విద్యార్థులు 50కుర్చీలను వితరణ గావించారు.దీనితో పాటు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,స్కేళ్ళు,పెన్నులు, పెన్సిల్లతో పాటు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు,ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్ కు,పరీక్ష సామాగ్రి ని విద్యార్థుల కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం పాఠశాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని తెలిపారు.దీనిలో భాగంగానే ఇప్పటికే సంఘం ఆద్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.భవిష్యత్ లోనూ దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు.కుర్చీల వితరణకు,పరీక్ష సామాగ్రి అందజేతకు అన్నివిధాల సహకరించిన వారికి ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ ఇదే తరహాలో సహాయ,సహకారాలు అందించాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ పాల్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పాటుపడటం,విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయటం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం కు,పూర్వ విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు థామస్,రవి,పూర్వ విద్యార్థులు బాల శౌరీ,బీవీ.రామారావు,గుడ్ల శ్రీనివాస్, పీవిజి.





మూర్తి తదితరులు పాల్గొన్నారు.